RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 482 శనివారం 05 జులై 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana



## భవిష్యత్ ప్రశ్నార్థకం

భద్రత, నాణ్యమైన విద్యకు కేజీబీవీలు నిలయాలు

రాజకీయ జోక్యంతో నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశాలు

విద్యార్థుల తాకిడితో ఉక్కిరిబిక్కిరి

సిబ్బందికి పెరుగుతున్న భారం

సౌకర్యాల కొరతతో కుస్తీ!

> నిర్మల్ జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు నిరుపేద ఆడపిల్లలకు ఆశాదీపంగా వెలుగొందుతున్నాయి. సర్వ శిక్షా అభియాన్ కింద స్థాపించిన ఈ పాఠశాలల్లో ప్రవేశాల కోసం తల్లిదండ్రులు క్యూ కడుతున్నారు. అయితే, విద్యార్థుల సంఖ్య ఆశించిన దానికంటే పదిరెట్లు పెరగడంతో, ఈ విద్యాసంస్థలు అద్దంలో ఆకాశం చూసినట్లుగా వసతుల కొరతతో సతమతమవుతున్నాయి.

**నిజామాబాద్ జులై 04**
జిల్లాలో మొత్తం 19 కేజీబీవీ పాఠశాలలు ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యను అందిస్తున్నాయి. వాస్తవానికి, 10వ తరగతి వరకు ఉన్న పాఠశాలల్లో 240 మంది, ఇంటర్ వరకు ఉన్నవాటిలో 340 మంది విద్యార్థినులకు మాత్రమే ప్రవేశం కల్పించాలి. కానీ, పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ప్రతి తరగతిలో 40 మంది విద్యార్థినులను మాత్రమే చేర్చుకోవాల్సి ఉండగా, ప్రస్తుతం 50 నుంచి 70 మంది వరకు చదువుతున్నారు.ఐదవ తరగతి పూర్తయిన బాలికలు గురుకులాల్లో సీట్లు దొరకకపోతే కేజీబీవీల వైపు మొగ్గు చూపుతున్నారు. గత రెండేళ్లుగా ప్రవేశాలు విపరీతంగా పెరిగాయి.

**ఆకర్షణకు కారణాలు:**
కేజీబీవీలకు ఇంతటి ఆదరణ వెనుక బలమైన కారణాలున్నాయి. ఇవి ఆడపిల్లలకు సురక్షితమైన వాతావరణం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని తల్లిదండ్రులు గట్టిగా నమ్ముతున్నారు. పౌష్టికాహారం, ప్రతిరోజూ వ్యాయామం, ఆటలు, ఇతర సామాజిక అంశాలపై విద్యార్థినులకు

మిగతా 2లో

కార్యకర్తల ఐక్యతే కాంగ్రెస్

## విజయానికి కారణం

‘జై బాపు, జై భీమ్, జై సంవిదాన్’’ నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలి

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

వంద సీట్లు గెలుస్తాం

స్థానిక పోరులో కార్యకర్తలను గెలిపించే బాధ్యత నాది

వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ, 15 లోక్‌సభ సీట్లు లక్ష్యం

“తెలంగాణ మోడల్’’ ఆదర్శం : సీఎం రేవంత్ రెడ్డి



హైదరబాద్: జై బాపు, జై భీం, జై సంవిధాన్ పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణం పార్టీ కార్యకర్తలేనని ప్రశంసించారు. రేవంత్‌రెడ్డి, భట్టి అందరూ కలిసికట్టుగా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని, కేసీఆర్‌ను ఓడించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని కితాబిచ్చారు.గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ మోసం చేశారని ఖర్గే మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు సన్నబియ్యం, రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేశామన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పార్టీ నెరవేరుస్తోందని తెలిపారు. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని, బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ప్రజా సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ప్రభుత్వం తరపున ప్రచారకర్తలుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన పార్టీ సామాజిక

మిగతా 2లో

జల దోపిడీ నుంచి తెలంగాణను

## కాపాడేది బీఆర్ఎస్సే

నీళ్లను చెరబడితే ఊరుకోం

పదవులు కాదు.. ప్రయోజనాలే ముఖ్యం

మాజీ మంత్రి హరీష్ రావు



2

*‘నాడైనా నేడైనా బీఆర్ఎస్‌కు పదవులు తృణప్రాయం.. తెలంగాణ ప్రయోజనాలే ముఖ్యం’ అని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టంచేశారు. సరిగ్గా 20 ఏండ్ల క్రితం 2005, జూలై 4న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన పోలవరం, పోతిరెడ్డిపాడు, పులిచింతల లాంటి అక్రమ ప్రాజెక్టులను నిరసిస్తూ కేసీఆర్ ఆదేశాల మేరకు మంత్రి పదవులను గడ్డిపోచల్లా వదులుకున్నామని శుక్రవారం ఎక్స్ వేదికగా గుర్తుచేశారు.*

## పట్టాలు లేని బతుకులు

ఆశలు రేపి... నిరాశపరిచిన ప్రభుత్వాలు

అసంపూర్ణంగా సింగరేణి క్వార్టర్ల పట్టాల కల!

అంతుచిక్కని అడ్డంకులు... కార్మికులకు అందని ఇళ్ల పట్టాలు

**బెలంపల్లి:** బెల్లంపల్లిలోని సింగరేణి తొలితరం క్వార్టర్లకు ఇళ్ల పట్టాల పంపిణీ ప్రక్రియ అసంపూర్ణంగా నిలిచిపోవడంపై లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రారంభమైన ఈ ప్రక్రియ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా పూర్తి కాకపోవడంతో వేల మంది కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం 4,500 సింగరేణి క్వార్టర్లను రెవెన్యూ ఆధీనంలోకి తీసుకుని పట్టాలు పంపిణీ చేయాలని సంకల్పించింది. ఎన్నికలకు ముందు ఈ ప్రక్రియ ప్రారంభమైనా, మధ్యలోనే నిలిచిపోయింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పట్టాల ప్రక్రియను పూర్తి



చేస్తామని హామీ ఇచ్చినా, ఆయన హయాంలో కూడా కొంతమేరకే పనులు జరిగి అసంపూర్ణంగానే మిగిలిపోయాయి. దీంతో లబ్ధిదారులు “ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే” అన్న చందంగా ఉన్న తమ పరిస్థితిపై ఆవేదన చెందుతున్నారు.

**విద్యుత్ కనెక్షన్ల కష్టాలు**
ఇళ్ల పట్టాలు లేకపోవడంతో కార్మికులు అనేక సమస్యలను

మిగతా 2లో

## ఘోర రోడ్డు ప్రమాదం

రెండు లారీలు ఢీకొని

ముగ్గురి సజీవదహనం




మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రెండు లారీలు ఢీ కొన్న ఘటనలో ముగ్గురు సజీవ దహనమయ్యారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదం వరంగల్, ఖమ్మం 563వ జాతీయ రహదారి పై తెల్లవారుజామున చోటుచేసుకుంది.

2

## 13 పార్టీలకు షోకాజ్ నోటీసులు

రిజిస్టర్ పార్టీల జాబితా నుంచి ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వాలి: సీఈవో

ఆరేండ్లుగా కార్యకలాపాలు లేకపోవడంతోనే..




2

రిజిస్టర్ పార్టీల జాబితా నుంచి ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వండి : సీఈవో
రాష్ట్రంలోని 13 రాజకీయ పార్టీలకు శుక్రవారం రాష్ట్ర ఎన్నికల సంఘం షోకాజు నోటీసులు జారీ చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ వద్ద రిజిస్టర్ అయ్యి ఆరేండ్లుగా ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించని పార్టీలను రిజిస్టర్ పార్టీల జాబితా నుంచి ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నది.

## బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం

ఆఖరి మృతదేహం వెలికి తీసేవరకు సహాయక చర్యలు కొనసాగుతాయి

సీఎస్ రామకృష్ణారావు

సీఎస్ ముందు కన్నీళ్లు పెట్టుకున్న బాధిత కుటుంబాలు

సిగాచీ పరిశ్రమలో ముగిసిన హై లెవెల్ కమిటీ పరిశీలన



2

సిగాచీ పరిశ్రమలో ప్రమాదం జరిగిన స్థలాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలోని కమిటీ పరిశీలించింది. రెవెన్యూ, పరిశ్రమలు, కార్మిక, అగ్నిమాపక, ఆరోగ్యశాఖ కార్యదర్శులతో కలిసి, సీఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ ఘటనపై ఏర్పాటుచేసిన నిపుణుల కమిటి, గురువారం క్షేత్రస్థాయి పరిశీలన చేయగా, హైలెవల్ కమిటీ అధికారులు పరిస్థితులను ప్రత్యక్షంగా చూశారు.

## 13 పార్టీలకు షోకాజ్ నోటీసులు

హైదరాబాద్, జూలై 4 : రాష్ట్రంలోని 13 రాజకీయ పార్టీలకు శుక్రవారం రాష్ట్ర ఎన్నికల సంఘం షోకాజు నోటీసులు జారీ చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ వద్ద రిజిస్టర్ అయ్యి ఆరేండ్లుగా ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించని పార్టీలను రిజిస్టర్ పార్టీల జాబితా నుంచి ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నది. ఈ విషయంలో చర్యలు తీసుకునేందుకు ఈ 13 పార్టీలకు నోటీసులు ఇవ్వాలని ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించింది. పార్టీల పేరుతో దినపత్రికల్లో ప్రకటనలు, సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతోపాటు సంబంధింత పార్టీని జాబితా నుంచి తొలగించాలా? వద్దా ?అనే దానిపై స్పష్టమైన సిఫార్సులతో కూడిన ప్రతిపాదనలను ఈ నెల 10లోగా సమర్పించాలని ఆదేశించింది. జిల్లా అధికారుల నుంచి వచ్చే నివేదికను కేంద్ర ఎన్నికల కమిషన్‌కు పంపనున్నట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

నోటీసులు అందుకున్న పార్టీలు..

1. తెలంగాణ కార్మిక రైతు రాజ్యం పార్టీ
2. ఇండియన్ మైనారిటీస్ పొలిటికల్ పార్టీ
3. జాగో పార్టీ
4. నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్
5. తెలంగాణ లోక్‌సత్తా పార్టీ
6. తెలంగాణ మైనారిటీస్ ఓబీసీ రాజ్యం
7. యువ పార్టీ
8. బహుజన్ సమాజ్ పార్టీ(అంబేదర్-పూలే)
9. తెలంగాణ స్టూడెంట్స్ యునైటెడ్ ఫర్ నేషన్ పార్టీ
10. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య సమితి పార్టీ
11. జాతీయ మహిళా పార్టీ
12. యువ తెలంగాణ పార్టీ
13. తెలంగాణ ప్రజా సమితి(కిశోర్, రావు, కిషన్)

## తెలంగాణను కాపాడేది బీఆర్‌ఎస్సే

హైదరాబాద్ జూలై 4: 'నాడైనా నేడైనా బీఆర్‌ఎస్‌కు పదవులు తృణప్రాయం.. తెలంగాణ ప్రయోజనాలే ముఖ్యం' అని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టంచేశారు. సరిగ్గా 20 ఏండ్ల క్రితం 2005, జూలై 4న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన పోలవరం, పోతిరెడ్డిపాడు, పులిచింతల లాంటి అక్రమ ప్రాజెక్టులను నిరసిస్తూ కేసీఆర్ ఆదేశాల మేరకు మంత్రి పదవులను గడ్డిపోచల్లా వదులుకున్నామని శుక్రవారం ఎక్స్ వేదికగా గుర్తుచేశారు. రెండు దశాబ్దాలు దాటినా ఇదే పంథాలో ముందు కెళ్తున్నామని పేర్కొన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాద స్ఫూర్తితో తెగించి కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ బనకచర్ల ముసుగులో గోదావరి నీళ్లను చెరబడుతుంటే చూస్తూ ఊరుకోబోమని తేల్చిచెప్పారు. ఏనాడైనా తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసే కుట్రలను బీఆర్‌ఎస్ సహించబోదని హెచ్చరించారు. 'పదవులను త్యజించడమే కాదు.. పేగులు తెగేదాకా కొట్లాడుతం' అని తేల్చిచెప్పారు. 'తెలంగాణకు అన్యాయం జరగకుండా కాపలా ఉంటం.. కంటికి రెప్పలా కాపాడుకుంటం' అని పునరుద్ఘాటించారు. 'ప్రాంతేతరుడు ద్రోహం చేస్తే పొలిమేర దాకా తరిమికొడతం.. ప్రాంతం వాడే ద్రోహం చేస్తే ప్రాణాలతో పాతరేస్తం' అని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

## బీహార్ ఘట్ బంధన్ తో మజ్లీస్ బంధం

**పాట్నా, జూలై 4,** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రాకుండా నిరోధించడమే లక్ష్యంగా తమ పార్టీ బీహార్‌లోని ప్రతిపక్ష మహాఘటబంధన్ నాయకులను సంప్రదించిందని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదివారం తెలిపారు. తమ రాష్ట్ర పార్టీ చీఫ్ అఖ్తరుల్ ఇమాన్, కాంగ్రెస్, ఆర్జేడీ, ఇతరులతో కూడిన మహాఘట్బంధన్ నాయకులను సంప్రదించారని, బీజేపీ, దాని మిత్రదేశాలకు వ్యతిరేకంగా పోరాడటానికి ఆసక్తిని వ్యక్తం చేశారని ఒవైసీ అన్నారు. "మా రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్, మహాఘట్బంధన్‌లోని కొంతమంది నాయకులతో మాట్లాడారు, బీహార్‌లో బిజెపి లేదా ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రావాలని మేం కోరుకోవడం లేదని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.ఇప్పుడు బీహార్‌లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రావాలా? వద్దా? అనేది ఈ రాజకీయ పార్టీలపైనే ఆధారపడి ఉంది" అని ఒవైసీ తెలిపారు. బీహార్‌లోని సీమాంచల్ ప్రాంతంలో బలమైన ఉనికిని కలిగి ఉన్న ఎంఐఎం 2022లో దాని ఐదుగురు ఎమ్మెల్యేలలో నలుగురులో చేరడంతో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. తమ పార్టీ సీమాంచల్ నుంచే కాకుండా బయట కూడా అభ్యర్థులను నిలబెడుతుందని ఒవైసీ అన్నారు. "వారు (మహాఘట్‌బంధన్) తమతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా లేకుంటే, తాము ప్రతిచోటా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం.." అని ఆయన అన్నారు. అంతకుముందు బీహార్‌లో ఓటర్ల జాబితాల "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్"ను వ్యతిరేకిస్తూ ఒవైసీ భారత ఎన్నికల సంఘానికి లేఖ రాశారు."ఇది చట్టబద్ధంగా ప్రశ్నార్థకమైన చర్య అని, ఇది రాబోయే ఎన్నికలలో నిజమైన ఓటర్లకు స్వరం లేకుండా చేస్తుంది" అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. "ఓటరు జాబితాలో నమోదు కావడానికి, ప్రతి పౌరుడు ఇప్పుడు వారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో నిరూపించే పత్రాలను మాత్రమే కాకుండా, వారి తల్లిదండ్రులు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో కూడా చూపించాల్సి ఉంటుంది. ఉత్తమ అంచనాలు కూడా జననాలలో మూడింట ఒక వంతు మాత్రమే నమోదు అయ్యాయని చెబుతున్నాయి. చాలా ప్రభుత్వ పత్రాలు లోపాలతో నిండి ఉన్నాయి" అని ఆయన ఎక్స్‌లో తెలిపారు. అలాంటి ప్రక్రియ నిర్వహించడం వల్ల పేదలు ఓటర్ల జాబితా నుండి తొలగించబడతారని, ఇది వారి రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమేనని కూడా ఆయన వాదించారు.

## కార్యకర్తల ఐక్యతే పార్టీ విజయానికి కారణం

న్యాయ విజయభేరీ సభలో ఆయన కీలక ప్రసంగం చేశారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, ఎంపీ సీట్లు పెరగనున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే వచ్చే ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలవబోతున్నాయని వివరించారు. వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని, అందులో ఒక్క సీటు తక్కువ వచ్చినా తనదే బాధ్యత అని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో 15 లోక్?సభ సీట్లు తప్పకుండా గెలుస్తామని సీఎం ధీమా వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగంతో పార్టీ నేతలు, కార్యకర్తలను ఉర్రూతలూగించారు. తమకు ఎదురులేదని భావించిన కల్వకుంట్ల గడీని బద్దలు కొట్టామని ఆనందించారు. ప్రతి గుండెను తడుతూ ప్రజాపాలన సాగిస్తున్నామని, ఇదే తరహా పాలన రాబోయే రోజుల్లోనూ సాగుతుందని వివరించారు. కాంగ్రెస్? పాలన మూణ్నాళ్ల ముచ్చటే అని, తామంతా కొట్టుకుంటామని కలసి ఉండలేమని విపక్షాలు చేసిన ఆరోపణలను తప్పని నిరూపించామన్నారు. కాంగ్రెస్? నేతలు ఐకమత్యంతో పని చేస్తూ అపోహాలను పటాపంచలు చేశారని నేతలకు దిశానిర్దేశం చేశారు.జనగణనతో పాటు కులగణన చేస్తామని, ఎస్సీ వర్గీకరణ చేస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాట ఇచ్చారని, హామీ ఇచ్చినట్టుగానే ఏడాదిలోపే కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసి చూపించామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. 18 నెలల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించామన్నారు. ఈ సమయంలోనే కష్టాలు వచ్చాయని, ఒడిదొడుకులు వచ్చాయని, అయినా అన్నింటిని అధిగమించి ముందుకెళ్తున్నామని చెప్పుకొచ్చారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రెండు లారీలు ఢీ కొన్న ఘటనలో ముగ్గురు సజీవ దహనమయ్యారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదం వరంగల్, ఖమ్మం 563వ జాతీయ రహదారి పై తెల్లవారుజామున చోటుచేసుకుంది.కరీంనగర్ నుంచి ఖమ్మం వెళుతున్న గ్రానైట్ లారీ, విజయవాడ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న చేపల దానాతో కూడిన మరో లారీ మరిపెడ పట్టణ శివారు కుడియా తండా వద్ద రహదారిపై ఎదురెదురుగా ఢీకొన్నాయి. రెండు లారీలు అతివేగంతో బలంగా ఢీకొనడంతో మంటలు చెలరేగాయి. పెద్ద ఎత్తున మంటలు వ్యాప్తి చెంది రెండు క్యాబిన్లు పూర్తిగా కాలిపోయాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాలకు చెందిన ఇద్దరు డ్రైవర్లు, ఓ క్లీనర్ సజీవ దహనమాయ్యారు.ప్రమాద ధాటికి వారి మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో రాజస్థాన్?కు చెందిన డ్రైవర్, క్లీనర్లు సర్వర్ రామ్, బర్గత్? అలీ సజీవ దహనం కాగా, మరో లారీ డ్రైవర్ వరంగల్ జిల్లాకు చెందిన వ్యక్తిగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనతో రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.మరోఘటనలో : వేగంగా వెళుతున్న లారీ, బైక్‌లు ఢీ కొన్నాయి. ఈ ఘటనలో బైక్‌ను సుమారు 200 మీటర్లు లారీ ఈడ్చుకెళ్లింది. రాపిడి కారణంగా బైక్ దగ్ధమైంది. ఈ ఘటన వికారాబాద్ జిల్లా పరిగి మండలం మల్కాపూర్ శివారులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే,పోలీసులు తెలిపిన కథనం ప్రకారం, షాద్నగర్ నుంచి పరిగి వైపుగా లారీ వేగంగా ప్రయాణిస్తుంది. అదే సమయానికి పరిగి నుంచి తమ గ్రామం బాచుపల్లికి బైక్‌పై ఇద్దరు యువకులు వెళుతున్నారు. ఒక్కసారిగా రోడ్డుపై ఈ రెండు వాహనాలు ఢీకొన్నాయి. దీంతో బైక్??ను సుమారు 200 మీటర్లు దూరం లారీ ఈడ్చుకుపోయింది. రాపిడి కారణంగా బైక్ పూర్తిగా దగ్ధమైంది. ఆ మంటల సెగకు లారీ టైర్ కూడా తగలబడింది.ఈ ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న యువకులకు గాయాలయ్యాయి. హెూంగార్డ్ లక్ష్మి ఫైర్ ఇంజిన్‌కు సమాచారం ఇవ్వడంతో, సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పేశారు. తీవ్ర గాయాల పాలైన బైక్ పై ఉన్న క్షతగాత్రులు దోమ మండలం బాస్ పల్లి గ్రామానికి చెందిన నర్సింలు, రాఘవేందర్‌గా పోలీసులు గుర్తించారు. వారిద్దరికీ పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం వికారాబాద్ తరలించారు.

# బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం

హైదరాబాద్: సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారి సంఖ్య 39కి చేరింది. తీవ్రంగా గాయపడిన ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భీమ్‌రావు అనే కార్మికుడు చనిపోయినట్టు ఆస్పత్రి వైద్యులు తెలిపారు. మహారాష్ట్రకు చెందిన భీమ్‌రావు మృతదేహాన్ని లాంఛనాలు పూర్తిచేసి వారి కుటుంబసభ్యులకు అందజేశారు.ప్రమాదంలో మృతి చెందిన వారిలో ఇప్పటివరకు 31 మందిని అధికారులు గుర్తించారు. ప్రమాదం తర్వాత కన్పించకుండా పోయిన మరో 9 మంది ఆచూకీ కోసం బాధిత కుటుంబ సభ్యులు దీనంగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటి వరకు ఆస్పత్రి నుంచి 12 మంది డిశ్చార్జ్ కాగా.. 23 మంది చికిత్స పొందుతున్నారని అధికారులు తెలిపారు.మరోవైపు సిగాచీ పరిశ్రమలో ప్రమాదం



జరిగిన స్థలాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలోని కమిటీ పరిశీలించింది. రెవెన్యూ, పరిశ్రమలు, కార్మిక, అగ్నిమాపక, ఆరోగ్యశాఖ కార్యదర్శులతో కలిసి, సీఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ ఘటనపై ఏర్పాటుచేసిన నిపుణుల కమిటి, గురువారం క్షేత్రస్థాయి పరిశీలన చేయగా, హైలెవల్ కమిటీ అధికారులు పరిస్థితులను ప్రత్యక్షంగా చూశారు. డ్రయర్, రియాక్టర్‌లను పరిశీలించి తాము గుర్తించిన నిర్వహణ, భద్రత లోపాలను గుర్తించారు. నిపుణుల కమిటీ తెలిపిన లోపాలపై వివరణ ఇవ్వాలని కంపెనీ ప్రతినిధులను హైలెవెల్ కమిటీ కోరింది. అయితే దీనిపై పూర్తిస్థాయి వివరాలు అందించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసింది.ప్రమాదస్థలికి సమీపంలోని ఐలా భవనంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ వద్ద బాధితులతో సీఎస్ రామకృష్ణారావుతో పాటు జిల్లా ఉన్నతాధికారులు మాట్లాడారు. హెల్ప్‌డెస్క్ వద్ద తమ వారి ఆచూకీ ఎక్కడని బాధిత కుటుంబ సభ్యులు సీఎస్ రామకృష్ణారావుతో మొరపెట్టుకున్నారు. కనిపించకుండా పోయిన 9 మంది ఆచూకీ కనిపెట్టాలని వేడుకున్నారు. డీఎన్ఏ పరీక్షలు జరుగుతున్నాయని గుర్తించిన వారి మృతదేహాలను అప్పగిస్తామని సీఎస్ వారికి హామీ ఇచ్చారు. మృతదేహాల గుర్తింపు ఆలస్యంగా జరుగుతోందని సీఎస్ దృష్టికి బాధిత కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. టెక్నాలజీని ఉపయోగించి మృతులను గుర్తిస్తున్నామని చెప్పారు. అక్కడే ఉన్న జిల్లా కలెక్టర్‌ను మృతదేహాలను తొందరగా గుర్తించాలని బాధిత కుటుంబాలు వేడుకున్నాయి.

## భవిష్యత్తు ప్రశ్నార్థకం

ఇచ్చే అవగాహన కూడా వీటిని ఎంచుకోవడానికి ప్రధాన కారణాలు. సీనియర్ విద్యార్థినులు జూనియర్లను కేజీబీవీలలో చేరమని ప్రోత్సహించడం కూడా ఒక కారణం.

నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశాలు: రాజకీయ జోక్యం, వసతుల లేమి

నిజానికి, అనాథలు, ఆర్థికంగా వెనుకబడినవారు, కార్మికుల పిల్లలు వంటి వారికి ప్రవేశాల్లో ప్రాధాన్యత ఇవ్వాలి. కానీ, స్థానిక నాయకుల ఒత్తిళ్లు, రాజకీయ సిఫార్సులు, అధికారుల సూచనల కారణంగా వేరే పిల్లలను కూడా చేర్చుకోవాల్సి వస్తుందని కేజీబీవీ అధికారులు వాపోతున్నారు. ఈ ఏడాది ఆరో తరగతిలో 40 మందికి బదులుగా చాలా కేజీబీవీలలో 60-70 మందిని చేర్చుకున్నారు, మరో 20 మంది వెయిటింగ్‌లో ఉన్నారు.

ప్రవేశాలు పెరిగినప్పటికీ, తరగతి గదులు, బెంచీలు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, డైనింగ్ హాల్ వంటి కనీస సౌకర్యాలు సరిపోవడం లేదు. దీంతో విద్యార్థులు షిఫ్టుల్లో భోజనం చేస్తున్నారు. కొన్ని పాత భవనాలు వర్షాలకు లీకై విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగిస్తున్నాయి.

సిబ్బందిపై ఒత్తిడి: నిధుల కొరత, పర్యవేక్షణ వేధింపులు

అన్ని కేజీబీవీ పాఠశాలల్లో 'అడ్మిషన్లు ముగిశాయి' అని నోటీసులు పెట్టినా, తల్లిదండ్రులు ఇంకా తమ పిల్లలను చేర్చుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు. ఒకవైపు అధిక అడ్మిషన్లు, మరోవైపు రాజకీయ ఒత్తిళ్లు, కనీస సదుపాయాల లేమితో , ఇతర సిబ్బంది తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. నర్సాపూర్, దిల్వార్పూర్, నిర్మల్ అర్బన్, లక్ష్మణ్‌చందా, మామడ, సారంగాపూర్ వంటి ప్రాంతాల్లో రెట్టింపు అడ్మిషన్లు నమోదయ్యాయి. తమ పిల్లలను కేజీబీవీలో చేర్చుకోవాలని తల్లిదండ్రులు ఎమ్మెల్యేలు, మంత్రుల సిఫార్సులు తీసుకొస్తుండటంతో సిబ్బంది మానసిక వేదనకు గురవుతున్నారు.

సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం వహించారని ఉన్నతాధికారులు తనిఖీలు చేసి, చర్యలు తీసుకోవడం, సర్వీస్ నుంచి తొలగించడం జరుగుతుందని ప్రచారం జరుగుతోంది. వసతులకు నిధులు లేకపోయినా, ఉన్న నిధులతో సర్దుబాటు చేస్తున్న తమపై చర్యలు తీసుకోవడం దారుణమని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, విద్యాశాఖ అధికారి, కేజీబీవీ జిల్లా కోఆర్డినేటర్‌లతో పాటు మండల స్థాయి అధికారులు కూడా తరచూ కేజీబీవీలను తనిఖీ చేస్తుండటంతో సిబ్బంది ప్రతిరోజూ 'కత్తి మీద సాము' చేస్తున్నామని వాపోతున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు వసతులను కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఈ పాఠశాలల్లో చదువుకునే బాలికల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది.

## పట్టాలు లేని బతుకులు

ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా, ప్రత్యామ్నాయ విద్యుత్ సదుపాయం వారికి అందని ద్రాక్షగా మారింది. ప్రస్తుతం సింగరేణి సంస్థ ద్వారా పొందుతున్న విద్యుత్ సరఫరా ఎంతకాలం ఉంటుందోనని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవడానికి పట్టాలు తప్పనిసరి కావడంతో, ఈ సమస్య మరింత జటిలమైంది. కొన్ని కాలనీల్లో విద్యుత్ స్తంభాలు, వైరింగ్ పనులు ప్రారంభమైనా, అవి కూడా పాక్షికంగానే జరగడంతో పూర్తిస్థాయిలో విద్యుత్ సదుపాయం అందుబాటులోకి రాలేదు.

సాంకేతిక కారణాలు, సమయ లోపం: తిరస్కరించబడిన దరఖాస్తులు

ఇంతకుముందు జరిగిన దరఖాస్తు ప్రక్రియలో చాలా వరకు అప్లికేషన్లు సాంకేతిక కారణాల వల్ల తిరస్కరించబడ్డాయని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇచ్చిన గడువులోగా తగినంత సమయం కేటాయించకపోవడం వల్ల చాలామందికి పట్టాలు అందకుండా పోయాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ సమస్యకు పరిష్కారం లభించాలంటే మరోసారి పట్టాల ప్రక్రియను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్యేపై పెరుగుతున్న ఒత్తిడి:


గత ప్రభుత్వం మరియు ప్రస్తుత ఎమ్మెల్యే మొక్కుబడిగా పట్టాల అందజేతను హడావిడిగా కొనసాగించారన్న విమర్శలు వస్తున్నాయి. దీని ఫలితంగానే పెద్ద ఎత్తున పట్టాలు పెండింగ్‌లో మిగిలిపోయాయని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి ఒక్కరికీ పట్టాలు అందే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేపై ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో వందలాది మంది కార్మికులు ఇళ్ల పట్టాలను కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఎమ్మెల్యే పల్లా ను పరామర్శించిన మండల నాయకులు



మనప్రజాప్రతినిధి/చేర్యాల,జనగామ: జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలం కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు జనగామ అభివృద్ధి ప్రదాత, నియోజకవర్గపు పేదల పెన్నిధి,ఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని దేవుడిని కోరుకున్నారు. ఎమ్మెల్యేను పరామర్శించిన వారిలో హరి ప్రసాద్, ఇమ్మడి జితేందర్ రెడ్డి,యాదండ్ల భాస్కర్,ఇమ్మడి యాకం రెడ్డి,బందెల చంద్రమౌళి,బాపిరాజు,వినోద్, కంతి భాస్కర్,ప్రశాంత్, ఆగం రెడ్డి, పూర్మ రమేష్, ఆరే రవి ఇమ్మడి మధుసూదన్ రెడ్డి, బందెల రాజు, చల్ల అనిల్, బైరగోని సంతోష్ కుమార్, గాలి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేదల ముఖాల్లో చిరునవ్వు



మనప్రజాప్రతినిధి//జనగామ: అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ పాల్గొన్న,డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి జనగామ,నియోజకవర్గం, బచ్చన్నపేట మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరకాలంలో పేదలకు రేషన్ కార్డులు గానీ, ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయకపోవడం గత ప్రభుత్వ పరిపాలన నిదర్శనం అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనని కొన్ని ఆడారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకలలో ఒకటి ఇందిరమ్మ ఇండ్లు అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల ద్వారా రూ. ఐదు లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు, అర్హులైన ప్రతి ఒక్కరూ పథకం ఉపయోగించుకోవాలని అన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని అవినీతిని ఒక్కొక్కటి బయటకు వస్తున్న మేకపోతు గాంభైర్యం నటిస్తూ విచారణకు హాజరుకాకుండా తమ ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదని పేర్కొన్నారు. జనగామ నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేసి గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన దేవాదుల ఎత్తిపోతం పథకంలోని భాగంగా తపస్ పల్లి నుండి సిద్దిపేటకు, గజ్వేల్ కు నీళ్లు తీసుకువెళ్లడం దుర్మార్గ చర్యగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమ్మూరు ప్రశాంత్ రెడ్డి, పోచన్నపేట గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీధర్,చిన్న రాంచర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్, రెడ్డి గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఘనపురం నగేష్,బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి,సీనియర్ నాయకులు విద్యానాథ్,నల్లగొని బాలకిషన్, ఇజ్జగిరి రాములు, జంగిలి స్వామి,చింతపండు అంజయ్య, పోశయ్య,వద్దు ఎల్లయ్య, పిన్నింటి నారాయణరెడ్డి,గ్రామ ప్రజలు పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ హాస్టల్ లో వంట మనిషి కోసం దరఖాస్తులు




మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట జులై 4 : చేగుంట పట్టణ కేంద్రం లోని,మోడల్ స్కూల్ లో గల హాస్టల్ లో, ఒక హెడ్ కుక్, ఒక అసిస్టెంట్ కుక్,పోస్టులు ఖాళీగా ఉన్నాయని,ఆసక్తి గల వారిని ఆహ్వానిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు, హెడ్ కుక్,నియామకానికి పదవ తరగతి అర్హత అని , అసిస్టెంట్ కుక్ కి ఏడవ తరగతి అర్హత అని, ఆసక్తి కలిగిన వారు, ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చుని, చివరి తేదీ ఈ నెల జూలై 9 లోపు దరఖాస్తు చేసుకోగలరని స్కూల్ యజమాన్యం ఇంచార్జ్ శ్రీవాణి తెలిపారు. ఆసక్తి కలవారు ఫోన్ నెంబర్ 6300981605 స్వాతి కేర్ టేకర్ ను సంప్రదించగలరు తెలియ చేసారు.

# దేవాలయం వద్ద నిర్మిస్తున్న సత్రం త్వరగా పూర్తి చేయాలి



మనప్రజాప్రతినిధి//చేర్యాల: కొమురవెల్లి ఆలయ ఈవో అన్నపూర్ణ జనగామ నియోజకవర్గం కొమురవెల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద నిర్మిస్తున్న యాభై గదుల సత్రం నిర్మాణ పనులు ఈరోజు పరిశీలించిన కార్యనిర్వాహణాధికారి అన్నపూర్ణ,పంచాయతీరాజ్ డి ఈ శ్రీనివాస్ రెడ్డి, కాంట్రాక్టర్ మధుసూదన్ రెడ్డి, ఆలయ సూపర్డెంట్ సురేందర్ రెడ్డి, ఏఈ భాస్కరరావు,ఉన్నారు. ఈ సందర్భంగా ఈవో అన్నపూర్ణ మాట్లాడుతూ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఈ సంవత్సరం జాతర వరకు మొత్తం వినియోగంలోకి తేవాలని కాంట్రాక్టర్ కి సూచించారు. దేవాలయానికి వచ్చే భక్తుల అవసరాల నిమిత్తం త్వరితగతిన గదుల నిర్మాణం పూర్తి చేసి అందుబాటు లోకి తేవాలని సూచించారు ఇంకా ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి పై ప్రజలకు అవగాహన ...



ప్రజాప్రతినిధి//రేణిగుంట మండలం :రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాలమేరకు డెంగ్యూ వ్యాధి మాసోత్సవాలు మరియు వారం వారం ప్రతి శుక్రవారం ప్రతి గృహంలోనూ డ్రైడే పాటించాలి అనే నియమంలో భాగంగా ఈ శుక్రవారం రేణిగుంట-4 వ సచివాలయం పరిధిలోని బుగ్గవీధిలో ఇంటింటికి తిరుగుతూ దోమల లార్వా,వాటి వృద్ధి మరియు దోమల వ్యాధులు డెంగ్యూ, మలేరియా,చికున్ గున్యా,బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య పర్యవేక్షకులు కామరాజు,ఆరోగ్య కార్యకర్తలు లోహిత, రాఘవేంద్రరావు, ఆశాకార్యకర్తలు షంషాద్, రుక్మిణి, జబీన్ పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్సును పరిశీలించిన ఎమ్మెల్యే,ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్




మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట జులై 04 : రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం ప్రహసానంగా ఉందని, విద్యార్థులకు ప్రయాణికులకు, సరిపడే బస్సు లేవని, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు, ఆర్టీసీ బస్సు చేగుంట నుండి భూ0పల్లి కు తిరుగు ప్రయాణంలో, ఆర్టీసీ బస్సును దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో బస్సును పరిశీలించారు, అనంతరం బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థినిలు, ప్రయాణికులతో మాట్లాడుతూ, బస్సులు సమయానికి వస్తున్నాయా సరిపోయే సీట్లు దొరుకుతున్నాయని అడిగారు, ఇందుకు విద్యార్థులు మాట్లాడుతూ, మాకు పాఠశాల సమయానికి బస్సులు రావడం లేదని, సీట్లు దొరుకుతలేవని దీని ద్వారా మాకు చాలా ఇబ్బందులు పడుతున్నామని, విద్యార్థిని విద్యార్థులు, ప్రయాణికులు తెలిపారు,, దీనికి స్పందించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక బస్ డిపో డిఎం తో మాట్లాడి పాఠశాల సమయానికి బస్సు వచ్చేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# సామాజిక న్యాయ సభకు కాంగ్రెస్ శ్రేణులు



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: నగరంలోని లాల్ బహదూర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన సామాజిక న్యాయ సభకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాలకు పూలమాలలు వేసి భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానంద్, బల్లి శ్రీనివాస్, మహిళా రాష్ట్ర నాయకురాలు అనంతలక్ష్మి తో పాటు మాజీ కార్పొరేటర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనానికి తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా:మండలం లో ఉన్న కాంగ్రెస్ నాయకులు, ఆత్మీయ సమ్మేళనానికి మండలం లోని ప్రతి గ్రామం నుంచి మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హైదరాబాదుకు తరలి వెళ్లారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, హాజరవుతున్నందున మండలం లో ఉన్న ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున నాయకులు తరలి వెళ్లారు. రానున్న సంస్థ గత ఎన్నికలపై, ఈ సమావేశంలో దిశా, నిర్దేశం చేస్తారణి అభిప్రాయంతో నాయకులు తరలి వెళ్లారు. ఈ సమావేశనికి మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మసాయి పెట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, చౌదరి శ్రీనివాస్, స్టాలిన్ నర్సిములు,యూవ నాయకులు సంద్రుగుశ్రీకాంత్, అయిత పరంజ్యోతి, బాలిరెడ్డి, ఆగామయ్యా, గ్రామస్థాయి అధ్యక్షులు,మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు, తదితరులు తరలి వెళ్లారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



మనప్రజాప్రతినిధి//దౌల్తాబాద్: అక్రమాలకు తావులేకుండా అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తున్నామని టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి అన్నారు. శుక్రవారం మండలంలోని కోనాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి మాట్లాడారు ఇండ్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం విడతల వారీగా రూ.5 లక్షలు లబ్దిదారుల అకౌంట్లలో జమచేస్తుందని అన్నారు. ఇండ్లు మంజూరు అయిన లబ్దిదారులు ఇండ్ల నిర్మాణం పనులను ప్రారంభించాలని కోరారు.గత ప్రభుత్వ హయాంలో పేదలను పట్టించుకోలేదన్నారు.ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంచమి వినోద్,రామస్వామి,ఎర్ర రాంబాబు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

# సర్కారు దవాఖాన వద్ద ఆర్టీసీ బస్ స్టాప్ ఏర్పాటు చేయండి



పెనుబల్లి//మనప్రజాప్రతినిధి,జులై04 :పెనుబల్లి,జూలై04,మన ప్రజాప్రతినిధి న్యూస్:ఖమ్మంజిల్లా పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికు ఆర్టీసీ బస్ స్టాండు దూరంగా ఉండటం చేత ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బందిగా ఉందని సర్కారు దవాఖాన వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా నేత శీలం కరుణ బృందం అధికారులను కోరారు .శుక్రవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులతో మాట్లాడి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు.ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని వైద్యాధికారిని కోరారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో: మిట్టపల్లి నాగమణి,జాజిరి జ్యోతి,తన్నీరు కృష్ణవేణి,చెరుకు కుమారి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు గాయం తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



# శీతల భవాని పండుగ ఘనంగా జరుపుకోవాలి



మనప్రజాప్రతినిధి//గరిడేపల్లి జూలై 4 : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని గిరిజన తండాలలో శీతలభవాని చాందిని రాత్ ఈనెల 8వ తేదీన మంగళవారం నాడు అన్ని గిరిజన తండాలలో సీతల భవాని గోడ్ల%శీ% దాటుడు పండుగ జరుపుకోవాలని లంబాడీల ఐక్యవేదిక సూర్యపేట జిల్లా అధ్యక్షుడు గుగులోతు హేమ్లా నాయక్ అన్నారు గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ లంబాడీలు మొదటగా జరుపుకునే పండుగ శీతల భవాని పండుగను ఏడుగురు అమ్మవార్లను శీతలమాత ఆధ్వర్యంలో కొలువుదిర్చి పంట పేర్లు బాగుండాలనిగోసంపద బాగుండాలని తండాలో యువతి యువకుల పెండ్లి మంచిగా జరగాలని ఎలాంటి అంటూ రోగాలు రాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆషాడం మాసంలో శుక్లపక్ష మొదటి మంగళవారం కానీ రెండో మంగళవారం కానీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లంబాడీలు శీతల భవాని పండుగను లంబాడీల ఆరాధ్య దైవమైన కంకాళి కాళికామాత యాడి తోల్జయాడి మేరమా యాడి జగదాంబ మాత

**-రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు శీతల భవాని పండుగ జరుపుకోవాలి**

**-లంబాడీల ఐక్యవేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుగులోతు హేమ్లా నాయక్**

జంగాలి జాడి అంగాలు యాడి ఇలా ఏడుగురు అమ్మవార్లను కొలిచే పండుగ సీట్ల భవాని పండుగను రాష్ట్రంలో ప్రతి తండా నాయకులు జాతి పెద్దలు కుల పెద్దలు ప్రతి ఒక్కరూ ఏకమై ఈ సీట్ల భవాని పండుగను గిరిజన తండాలలో విజయవంతం చేయాలని వారు అన్నారు అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30 లక్షల రైతులకు లంబాడీలు ఒకేరోజు జరుపుకునే గిరిజన జాతిని ఐక్యచాటాలని గిరిజనులు ఏకతాటిపై ఉన్నారని నిరూపించుకోవాలని వారు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ రోజు సెలవు దినంగా పట్టించాలని ప్రత్యేకంగా కోరారు ఈ కార్యక్రమంలో గిరిజనులు గిరిజననాయకులు జాతి పెద్దలు కుల సంఘాల నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొన్నారు

# కార్మిక చట్టాలను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి: కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక రంగంపై ఎన్నడూ లేని విధంగా వివక్షత చూపుతుందని దానిలోని భాగంగానే కార్మికులు సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా చేయటం కోసం అదేవిధంగా రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తేవడం కోసం తీవ్రమైన ప్రయత్నం జరుపుతుందని దీనికి వ్యతిరేకంగా పోరాడాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు కొలికపోగు సర్వేశ్వరరావు కార్మిక వర్గానికి రైతాంగానికి పిలుపునిచ్చారు. సత్తుపల్లిలో హమాలీ భవన నిర్మాణ కార్మికుల అడ్డాల దగ్గర జూన్ 9న జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని గ్రూప్ మీటింగులు కరపత్రాలతో ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో సంఘటత, అసంఘటిత రంగాలలో సుమారు 42 కోట్ల మంది కార్మిక వర్గం ఉందని అందులో కేవలం ఏడు కోట్ల మంది కార్మికుల సామాజిక భద్రత కనీస వేతనాలు ఇతర చట్టాల అమలు అవుతున్నాయని మిగతా 35 కోట్ల మంది కార్మిక వర్గం చాలీచాలని జీతాలతో జీవితాలు వెళ్ళదీస్తున్నారని వారు అన్నారు. దేశ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ఆదానికి, అంబానీలకు కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం పూనుకున్నదని దేశ పరిశ్రమలను దెబ్బతీసి విదేశీ పెట్టబడులను విచ్చలవిడిగా దేశంలో కి ఆహ్వానిస్తున్నారని దీనికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మిక వర్గం పోరాడి సాధించిన కార్మిక సంక్షేమ చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని వారు అన్నారు. కనీస వేతనాల చెల్లింపు చట్టం ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ధరలకు అనుగుణంగా వేతనాలను సవరించాలి కానీ ప్రభుత్వాలు గత 12 సంవత్సరాల నుంచి కనీస వేతనాలు జీవోను విడుదల చేయకపోవడం అత్యంత దారుణమైన విషయమని వారు అన్నారు. కార్మికులకు వృద్ధాప్యంలో తగిన సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వం బాధ్యతని కనుక కనీసం పెన్షన్ రూపంలో 9000 రూపాయలు నిర్ణయించాలని దీనికి కార్మిక వర్గం మరింత ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉందని వారు అన్నారు. కార్మికుల చట్టాలను,హక్కులను, కాపాడుకోవడం కోసం జూన్ 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఆర్ ఎంపీ డాక్టర్ కి ఆర్థికసాయం



మనప్రజాప్రతినిధి//గరిడేపల్లిగరిడేపల్లి మండలం కాల్వ పల్లి గ్రామంలో తెలంగాణ ఆర్ఎంపిపీ ఎంపీ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో. గరిడేవల్లి మండలం .కాల్వ పల్లి గ్రామంలో ఖమ్మం అపెక్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కిషోర్ కుమార్ గారు ప్రసున హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బాల భాస్కర్ రెడ్డిగారి ప్రత్యేక చొరవతో. వివిధ హాస్పిటల్ సహకారంతో ఈరోజు కిడ్నీ మార్పిడి చేయించుకున్న ఆర్ఎంపి డాక్టర్ రఫీగారికి 40 000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల తెలంగాణ ఆర్.ఎం.పి పీఎంపీ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లికంట శ్రీనివాస్ గారు ఉపాధక్షులు వీర శేఖర్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ చారి కోశాధికారి పూర్ణ చారి గారు సోషల్ మీడియా అధ్యక్షుడు మచ్చ రమేష్ ఆర్గనైజింగ్ డైరెక్టర్స్ వీరస్వామి గారు శ్రీనివాస్ బిక్షం సైదా బాబు గారు తదితరులు పాల్గొన్నారు

మన ప్రజాప్రతినిధి దినపత్రిక



# అవినీతి చేసిన అధికారులు సేఫ్ కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులు బలి

**-ఆఫీసర్లలంచగొండితనానికి బలి అవుతున్న కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులు**

**-జరిగే లంచగొండితనానికి ఆ కార్యాలయ అధికారిని బాధ్యుని చేయాలి.**

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు**



గరిడేపల్లి//మనప్రజాప్రతినిధి: ప్రభుత్వానికి సంబంధించిన అన్ని విభాగాలలో పని చేసే అధికారులు తమ లంచగొండితనానికి అవినీతికి అడ్డగా ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులను వాడుకొని వారిని బలిపశువులను చేస్తున్నారని, అలా కాకుండా ఏ ఆఫీసులో అయితే అవినీతి జరుగుతుందో, లంచగొండితనం జరుగుతుందో,ఆ కార్యాలయ ప్రధాన అధికారినే బాధ్యులుగా చేసి అతని పైనే కేసు నమోదు చేసి అతనినే విచారణ చేయాలని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని, మరియు అవినీతి నిరోధక శాఖ అధికారులను కోరారు.ఆయన ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అవినీతి చేసిన అధికారులు సేఫ్ గా ఉంటూ,పై అధికారుల మెప్పు కోసం, వారు చెప్పిన విధంగా చేసి ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులు బలి అవుతున్నారని,వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆయన అన్నారు.తనపై అధికారులకు తెలియకుండా, ఆ అధికారులకు చెప్పకుండా అవినీతి చేసేంత,లంచం పైసలు తీసుకునేంత ధైర్యం అవుట్సోర్సింగ్,కాంట్రాక్టు ఉద్యోగులకు ఉంటుందాని ఆయన ప్రశ్నించారు. పై అధికారులు చెప్తేనే, వారి ఆజ్ఞ ప్రకారమే,వీరు ఆ విధంగా పైసలు తీసుకొని,లంచం తీసుకొని, తీసుకున్న పైసలు అధికారులకు తిరిగి ఇవ్వటం అనేది మనందరికీ తెలిసిన విషయమేనని,జగమెరిగిన సత్యం అని,అయినా కూడా చిరు ఉద్యోగులైన ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను బలి పశువులను చేయటం ఏ విధంగా న్యాయమవుతుందని ఆయన అన్నారు.ప్రభుత్వము మరియు అవినీతి నిరోధక శాఖ అధికారులు ఇక ముందు లోతుగా పరిశీలించి,ఏ కార్యాలయం లో అయితే లంచం కేసులు నమోదయితాయో, ఆ కార్యాలయ అధికారినే బాధ్యులు చేసి అతనిపై కేసు నమోదు చేసి విచారణ చేయాలని, తుమ్మితే వుండిపోయేలాంటి అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను బలి చేయవద్దని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# స్వామి వివేకానంద వర్ధంతి



మనప్రజాప్రతినిధి //మేడ్చల్ జిల్లా:స్వామి వివేకానంద గారి వర్ధంతి సందర్భంగా నేషనల్ బంజారా మిషన్ ఇండియా ఎన్.బి.ఎం.ఐ స్థానిక కార్యాలయంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్.బి.ఎం.ఐ అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆలోచనలు, ఉపన్యాసాలు యువతను ప్రేరేపించే శక్తి కలిగి ఉన్నాయి. ఆయన జీవిత విశేషాలను తెలుసుకోవడం ద్వారా నేటి యువత సేవా దృక్పథంతో సమాజంలో మార్పు తీసుకురావచ్చు. మన యువత ఆయన చూపిన ధార్మికత, సేవా మార్గంలో నడవాల్సిన అవసరం ఉంది" అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మురళి నాయక్ మాట్లాడుతూ స్వామి వివేకానంద గారు కేవలం దేహధారి కాదు, ఆధ్యాత్మిక చైతన్యాన్ని జనాల్లో రగిలించిన మహానుభావులు. యువతకు ఉత్తమ మార్గదర్శకులు. ఆయన సందేశాలను అనుసరించడం ద్వారా దేశాన్ని సమృద్ధిగా తీర్చిదిద్దవచ్చు" అని చెప్పారు.అలాగే, నేటి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఎదగాలంటే, స్వామీజీ చూపిన విధానంలో తమను తాము అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన హితవు పలికారు.కార్యక్రమంలో జరుపలా హరి నాయక్, రమేష్, మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కొరకు జిల్లా పోలీసు శాఖల ఎల్లప్పుడూ కృషి చేస్తుంది



మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం ఆదివాసుల ప్రజల సంక్షేమం కోసం లక్ష్మీదేవిపల్లి మండలం గంగమ్మ కాలనీ గుత్తి కోయ గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శుక్రవారం రోజు లక్ష్మిదేవిపల్లి మండలంలోని గంగమ్మ కాలనీ గుత్తికోయ గ్రామంలో లక్ష్మీదేవి పల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ఆదివాసీల సంక్షేమం,అభివృద్ధి కోసం పోలీస్ శాఖ తరఫున ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు.ఆదివాసీ ప్రజలకు కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత,పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు.గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు.వర్షాకాలంలో తమ ఇండ్ల చుట్టూ పరిసరాలను పరిశు[illegible] ఉంచుకోవాలని,అధికంగా మురుగు నీరు చేరడం వలన దోమలు అధికమై డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాల బారిన పడే అవకాశం ఉందని అధికారులు సూచించారు.అనంతరం ఎస్పీ చేతుల మీదుగా అక్కడ నివసించే 27 కుటుంబాల వారికి దుప్పట్లు,దోమ తెరలను పంపిణీ చేశారు.విద్యుత్,మొబైల్ నెట్వర్క్ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.అనంతరం మద్దె గుంపుకు చేరుకొని అక్కడ నివసిస్తున్న ఆదివాసీ ప్రజల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,లక్ష్మిదేవిపల్లి ఎస్సై రమణా రెడ్డి, ఎస్సై కార్తీక్ మరియు లక్ష్మీదేవిపల్లి పోలీసు సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మనప్రజాప్రతినిధి //మేడ్చల్ ఉప్పల్: తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరిలూదిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తా లో గల విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమురయ్య గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ప్రతి ఒక్కరూ నివాళులు అర్పించడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి ,మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి , డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు



గుంటూరు, జులై 4 (మన ప్రజాప్రతినిధి) :యువకుడు, ఉత్సాహవంతుడు అరుణ్ కుమార్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో ఆనందంతో జరుపుకోవాలని ప్రముఖ వ్యాపారవేత్తలు గట్టుపల్లి సుబ్రహ్మణ్యం,కూచిపూడి రవి శేఖర్ ఆకాంక్షించారు.గుంటూరు పట్టణంలోని లాడ్జ్ సెంటర్ ప్రధాన కూడలి సమీపంలో ఉన్న సోలార్క్ టెక్నాలజీ ఆఫీసులో సోలార్క్ టెక్నాలజీ డిస్టిక్ మేనేజర్ కారుమూరి అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు మిత్రులు, శ్రేయోభిలాషులు, ఆఫీస్ సిబ్బంది మధ్య శుక్రవారం ఘనంగా జరిగాయి. తొలిత ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పుట్టినరోజు కేక్ ను అరుణ్ కుమార్ కోసి మిఠాయిలను పరస్పరం తినిపించుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరుస్తున్న అరుణ్ కుమార్ ను వ్యాపారవేత్తలు గట్టుపల్లి సుబ్రహ్మణ్యం,కూచిపూడి రవి శేఖర్ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.అరుణ్ కుమార్ జన్మదినం సందర్భంగా పండుగ వాతావరణం లో సామూహిక భోజనాలు అందరూ చేశారు. ఈ కార్యక్రమంలో కారు మూరి రాజేంద్ర, గట్టుపల్లి సుబ్బారావు ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పై అవగాహన




మనప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కీసర :మేడ్చల్ జిల్లా కీసర మండలం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక సూచనల లో భాగంగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని శశాంక్ ఎనక్లేవ్ కాలనీ లో కాలనీ ప్రజలకు డెంగ్యూ మరియు మలేరియా సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన,వన మహోత్సవంలో భాగంగా 9వ వార్డ్ లో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకట్ రెడ్డి మరియు మున్సిపల్ సిబ్బంది 180 మొక్కలు నాటడం జరిగింది.ఇంటింటికీ పొడి మరియు తడి వ్యర్థాల వేరు చేయడం పై అవగాహన,వీధి మరియు పెంపుడు కుక్కలపై ఏబిసి ప్రచారం రోజువారి కార్యక్రమాలతో పాటుగా వాణిజ్య లైసెన్స్ లు భువన్ సర్వే,పబ్లిక్ టాయిలెట్ సందర్శన మరియు భూగర్భ మురికి కాలువ లో చెత్త తొలగింపు,రోడ్డుకు ఇరుపక్కలో ఉన్న చెత్తను మరియు పొదలు తొలగింపు చేయడం జరిగింది.మెయిన్ రోడ్డు లో గుంతలు ఎక్కువగా ఉన్న చోట సీసీ /మొరం తో గుంతలు పూడ్చడం జరిగింది.ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన మరియు భువన్ సర్వే యాప్ లో ఆస్తులు నమోదు పరిశీలన మరియు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. 100 రోజుల కార్యక్రమాలు దిగువ జాబితాలో మీకు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి ,డి ఈ.ఈ. ఎస్.బాల మురళి,మున్సిపల్ మేనేజర్ ఏ.వెంకటేష్ ,సానిటరీ ఇన్స్ పెక్టర్ కె.ప్రభు , వార్డ్ ఆఫీసర్స్ , మహిళ సంఘం మహిళలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ పోస్టల్ దినోత్సవం



నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి: జాతీయ పోస్టల్ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డిలి అధ్యక్షతన పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తున్న పోస్టల్ బ్రాంచ్ పోస్టు మాస్టర్ ఆంజనేయులు, డాక్ సేవక్ అశ్విని, శివ ,మనీష, లకులి సన్మానం చేశారు. వారు మాట్లాడుతూ పోస్టల్ సిబ్బంది అందించే సేవలు ప్రశంసనీయమని, ప్రతి కుటుంబంతో మమేకమై సమాజంలో సేవలందించడంలో వారి పాత్ర అమూల్యమని వారు కొనియాడారు. టెక్నాలజీ యుగంలోనూ ఈ సేవలు తమ విలువను కోల్పోకుండా కొనసాగుతున్నాయని వ్యాఖ్యానించారు. సన్మాన గ్రహీత బ్రాంచి పోస్టుమాస్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ తపాలా సేవలు గత 150 సంవత్సరాలకు పైగా నిరంతరాయంగా కొనసాగుతున్నాయని పసిపాప నుంచి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరికి సేవలను అందిస్తున్నామని 160 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్లు చల్లా ప్రభాకర్ రెడ్డి, బట్టు మధు, క్లబ్ కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు కందిబండ శ్రీనివాసరావు,వెంకటరెడ్డి, లాయర్ విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట స్ఫూర్తి ప్రదాత దొడ్డి కొమరయ్య



పాలకవీడు//మనప్రజాప్రతినిధి: తెలంగాణ పోరాట స్ఫూర్తి ప్రదాత దొడ్డి కొమరయ్య అని ఆయనకు ఘన నివాళులర్పిస్తున్నట్టు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు తెలంగాణ తొలి అమరజీవి దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సభను సూర్యాపేట జిల్లా పాలకవీడులో నిర్వహించిన సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. నాటి తెలంగాణ లో బడుగు బలహీన వర్గాల పాలిట అత్యంత క్రూరంగా ప్రవర్తించిన జమిందార్లు దేశ్ ముఖ్ ల పై సాయుధ పోరాటానికి పిలుపునివ్వటంలో దొడ్డి

**-ఘనంగా నివాళులర్పించిన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు**

కొమరయ్య ఆత్మబలిదానం శ్రీకారం చుట్టిందని ఆయన చేసిన అసమాన త్యాగంతోనే తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో విలీనం అయ్యిందని ఈనాడు మనమందరం భారతీయుల అని చెప్పుకోవడానికి ముందుగా దొడ్డి కొమరయ్యఆత్మబలిదానమే కారణం అని ఆయన గుర్తు చేశారు. ఐదువేల మృత వీరుల రక్తంతో పునీతమైన ఎర్రజెండా నేటికీ దేశవ్యాప్తంగా మన గలుగుతున్నది అని, అధికార ఉన్న లేకపోయినా ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాల ను నిర్మిస్తూ... పేద మధ్య తరగతి ప్రజల సమస్య కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా అని ఆయన అన్నారు నేడు మతోన్మాద శక్తులు దేశాల్ని విచ్ఛిన్నం కోసం చేస్తున్న ప్రయత్నాలు తిప్పి కొట్టడమే కొమరయ్యకి ఇచ్చే నివాళి అని ఆయన అన్నారు కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కొమ్రరాజు వెంకట్, యువజన నాయకులు పలికే భరత్ చందమళ్ళ నవీన్ మేకల అనంత రాములు బానోతు అశోక్ వెంకటయ్య పాల్గొన్నారు

# సమస్యలు 15 రోజుల్లో పరిష్కారం



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: మేడ్చల్ జిల్లా కాప్రా మండలం, జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్‌లో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ కాలనీకి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ హామీ ఇచ్చారు. ఈ హామీ ప్రకారం, కాలనీలోని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్ల సమస్యలను 15 రోజుల్లో పరిష్కరించనున్నారు. ఈటెల రాజేందర్ తన పర్యటనలో భాగంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ అధ్యక్షుడు కేకే చారి, ఉపాధ్యక్షుడు ముక్కురా రవి, జనరల్ సెక్రెటరీ ఆర్.సి. శ్రీకాంత్, కోశాధికారి కొండాత్రి నరేష్‌లతో పాటు ఇతర కాలనీవాసుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్డు సమస్య, మరియు వీధిలైట్ల లేమి వంటి ప్రధాన సమస్యలపై ఆయన దృష్టి సారించారు. ఈ పర్యటనలో లక్ష్మీనరసింహ కాలనీ ఫౌండర్, సీనియర్ బీజేపీ నేత మంద లక్ష్మీనారాయణ కూడా పాల్గొన్నారు. ప్రధాన సమస్యలపై హామీ: కాలనీలోని ప్రధాన సమస్యలైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మరియు రోడ్డు సమస్యలను 15 రోజులలో తన దగ్గరుండి పరిష్కరిస్తానని ఈటెల రాజేందర్ హామీ ఇచ్చారు. ఈ హామీతో కాలనీవాసుల్లో కొంత ఊరట లభించింది. వీధిలైట్ల సమస్యపై మహిళల ఆవేదన: వీధిలైట్లు లేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను కాలనీ మహిళలు బీజేపీ ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పక్కనుంచి నడవడం చాలా కష్టంగా ఉందని, వర్షాకాలంలో వర్షాలు పడుతుండటంతో ఇంటికి వెళ్లడం ప్రమాదకరంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీధిలైట్లు లేకపోవడం వల్ల కాలనీలు గంజాయి బ్యాచ్‌లకు అడ్డాలుగా మారుతున్నాయని కూడా వారు తెలిపారు. మహిళల ఆవేదనను విన్న ఈటెల రాజేందర్, వారి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



# ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ ఉప్పల్: మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం లోని అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకల సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు మెయిన్ రోడ్డులో దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి గారి సహకారంతో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మహోన్నత వ్యక్తి అని, దేశానికి సాయిధ పోరాటం ద్వారానే స్వాతంత్రం వస్తుందని నమ్మి అల్లూరి చేసిన పోరాటం స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమని, నిరుపేదలు, నిరక్షరాస్యులు, అమాయకులైన అనుచరులతో, అతి తక్కువ యుద్ధ వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఢీకొన్న అల్లూరి సీతారామరాజు 27సంవత్సరాల వయసులోనే 1924 మే 7వ తేదీన స్వాతంత్ర ఫలాల కోసం అంతిమ శ్వాస విడిచాడని గుర్తు చేశారు. రెండు సంవత్సరాల పాటు బ్రిటిషన్లకు కంటినిండా నిద్రలేకుండా గడగడలాడించిన వ్యక్తి అల్లూరి అని గుర్తు చేశారు. మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటానికి ప్రతీకగా మా అన్న దివంగత మాజీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి గారి హయాంలో ఈ యొక్క విగ్రహ ఏర్పాటుకు పూర్తి తోడ్పాటు అందించి, స్థల కేటాయింపు విషయంలో ఆయన చేసిన కృషికి గర్వపడుతూ ఇకముందు కూడా రాజి రెడ్డి గారి బాటలోని నడుస్తూ ప్రతినిత్యం నీకు అందుబాటులో ఉంటూ పూర్తి సహకారం నా తరఫున మీకు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల నిర్వాహకుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోటుబుక్కులు మరియు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లేం బాలరాజు, చారి, మల్లేష్ గౌడ్, బాల నరసింహ, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, గడియారం రామకృష్ణ, అమర్నాథరెడ్డి, నిసార్ అహ్మద్ గోరి, పూస రమేష్, సలీముద్దిన్, దండెం నరేందర్, మధు వర్మ, డీవీఎస్ఎస్ఎన్ రాజు, జయారామరాజు, రామకృష్ణ, వాసురాజు తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యపై పోరాడాలి..



మనప్రజాప్రతినిధి//జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గ చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో దొడ్డి కొమురయ్య డెబ్బయ్ తోమ్మిది వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ నాడు నైజాం రజాకార్లకు, భూస్వాములకు, దొరలు జమీందారుల ఆగడాలకు వ్యతిరేకంగా దున్నే వానికే భూమి కావాలని వెట్టి చాకిరి విముక్తి కావాలని సాగిన పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య గారి పోరాట ఫలితంగా నాడు తెలంగాణలో పది లక్షల ఎకరాల భూమి నిరుపేదల చేతికి వచ్చిందని దీనివల్ల పేదలకు కొంత ఆత్మగౌరవం దక్కిందని నేటి ప్రభుత్వాలు ఈ భూములను లాక్కొనే ప్రయత్నాలు చేస్తున్నారని నేటికీ పేదల చేతుల్లో ఉన్న భూములకు ఇంకా పట్టా పాస్ బుక్కులు భూమి హక్కులు పొందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ పేదలను ఏకం చేసి దొడ్డి కొమరయ్య స్ఫూర్తి తో నేటి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పైన సిపిఎం కార్యకర్తల నాయకత్వాన భూ సాధన పోరాటాలు నిర్వహించాలని గత పది సంవత్సరాలలో కెసిఆర్ ప్రభుత్వం ధరణి పేరుతో పేదల భూములను భూస్వాములకు కట్టబెట్టాలని ప్రయత్నించిందని నేడు భూభారతి పేరుతో భూ సమస్యలను సత్వరం పరిష్కరించకుండా నేటి రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తూ పేద రైతులను మభ్యపెట్టే చర్యలకు పాల్పడుతున్నదని ఈ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం కార్యకర్తలు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో అలుపెరుగని పోరాటాలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, సిపిఎం నాయకులు ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, ఎండి ఎజాస్, ఇప్పకాయల శోభ, ఎర్ర బోసు అశోక్, దండమైన భాస్కర్, తుప్పతి రాజు, మంచాల నారాయణ, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొమురయ్య వర్ధంతి వేడుకలు




మనప్రజాప్రతినిధి//జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య డెబ్బయ్ తొమ్మిది వ వర్ధంతిని పురస్కరించుకుని చేర్యాల పట్టణంలోని శుక్రవారం అంగడి బజార్ వద్ద దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాడి చరిత్రలోనే రాక్తక్షరాలతో లిఖించిన అద్భుత సందర్భం అని అన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎదురొడ్డి రజాకారుల తుపాకి తూటాలకు నేలకొరిగిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు మీస సత్యనారాయణ, అందే బీరయ్య, అందె అశోక్, అందె నాని బాబు, శేవల్ల రాజయ్య, జంగిలి యాదగిరి, చెవిటి లింగం, కామల్ల అనిల్, ఈరి భూమయ్య, పోరండ్ల వెంకటేష్, కత్తుల భాస్కర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# వెదజల్లే పద్ధతిలో వరి సాగు లాభదాయకం




నంగునూర్ జూలై 4 ప్రజా ప్రతినిధి :డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని చల్లారం రాజశేఖర్ రెడ్డి రైతు క్షేత్రంలో వరి పంటలో నేరుగా వెదజల్లే పద్ధతి గురించి డెమో చేయడం జరిగింది. ఈ పద్ధతిలో వరి సాగుచేయడం వలన విత్తన మోతాదును మరియు కూలీల ఖర్చు కలిపి ఎకరాకు 6000-8000 వరకు ఆదా చేసుకోవచ్చునని కమ్యూనిటీ ఫెసిలిటేటర్ కే. భార్గవి తెలియజేసారు. అలాగే నూతన పద్ధతులైన డ్రం సీడర్ మరియు పొడి దుక్కిలో యాంత్రిక మెట్ట వరి సాగు పద్ధతులను అవలంబించడం ద్వారా కూలీల ఖర్చు, విత్తన మోతాదు మరియు నీటి దుర్వినియోగాన్ని తగ్గించవచ్చునని తెలియజేసారు. అలాగే డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ద్వారా నంగనూరు మరియు కోహెడా మండలాల్లోని వరి రైతులకు డ్రం సీడర్ మరియు మల్టీ క్రాప్ ప్లాంటర్ మెషీన్ లను ఉంచితంగా అందుబాటులోకి తెచ్చామని తెలియజేస్తూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# విద్యార్థులకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట: రావుస్ పాఠశాలయాజమాన్యం విద్యార్థులకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించడానికి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది.. ఈ కార్యక్రమానికి సహకరించిన అగ్నిమాపక సిబ్బందికి కృతజ్ఞతలు... ఈ సందర్భంగా రావుస్ యాజమాన్యం మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, అగ్నిమాపక దళానికి




## ముఖ్యమైన సూచనలు:

- అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు, తొందరపడకుండా ప్రశాంతంగా ఉండలీ..
- అగ్నిమాపక దళానికి సమాచారం అందించలి..
- అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశం నుండి సురక్షితంగా బయటకు ఎలా రావాలో ప్రయత్నించడం..
- బయటకు వచ్చాక అగ్నిమాపక దళాన్ని ఉపయోగించడం ఎలానో నేర్చుకున్నారు..







సమాచారం అందించడం, అగ్నిమాపక యంత్రాల వినియోగం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తొందరపడకుండా విద్యార్థులు ప్రశాంతంగా ఉండటం చాలా ముఖ్యం అని, సమీపంలోని అగ్నిమాపక దళానికి సమాచారం అందించాలనీ, అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశం నుండి సురక్షితంగా బయటకు రావడానికి, అగ్నిమాపక యంత్రాలను ఉపయోగించడం నేర్చుకోవడం కూడా చాలా ముఖ్యం అని విద్యార్థులకు రావుస్ పాఠశాల యాజమాన్యం అగ్నిమాపక సిబ్బంది ద్వారా వివరించారు, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అగ్నిప్రమాదాల గురించి తెలుసుకోవడమే కాకుండా, వాటిని నివారించడానికి తీసుకోవలసిన చర్యలను కూడా తెలుసుకున్నారనీ తెలిపారు..ముఖ్యమైన సూచనలు:- అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు, తొందరపడకుండా ప్రశాంతంగా ఉండలీ..- అగ్నిమాపక దళానికి సమాచారం అందించలి..- అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశం నుండి సురక్షితంగా బయటకు ఎలా రావాలో ప్రయత్నించడం..- బయటకు వచ్చాక అగ్నిమాపక దళాన్ని ఉపయోగించడం ఎలానో నేర్చుకున్నారు..ఈ కార్యక్రమంలో అగ్నిప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించిన వెంకటేశ్వర్లు సార్ గారికి కృతజ్ఞతలు తెలిపినా రావుస్ పాఠశాల యాజమాన్యం ఆయన ఆధ్వర్యంలో విజయవంతంగా ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అగ్నిప్రమాదాల గురించి తెలుసుకోవడమే కాకుండా, వాటిని నివారించడానికి తీసుకోవలసిన చర్యలను కూడా తెలుసుకున్నారనీ తెలిపారు ఈ కార్యక్రమంలో రావుస్ పాఠశాల యాజమాన్యం మొత్తం పాల్గొన్నారు.

# తండ్రిని హత్యచేసిన కేసులో కొడుకు అరెస్ట్....

-భూమి వివాదం కారణంగా తండ్రిని హత్య చేసిన కొడుకు.

-మోతే పోలీస్ స్టేషన్ నందు హత్య కేసు నమోదు.

-నిందితుని అరెస్టు చేసిన మోతే పోలీసులు.

-నరసింహ, ఐపిఎస్ ఎస్పీ సూర్యపేట జిల్లా.




మనప్రజాప్రతినిధి//సూర్యాపేటజిల్లా:జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ నింధితుడు : నిమ్మరబోయిన గంగయ్య సన్నాఫ్ ,వెంకన్న వ,35 సం. వృత్తి: వ్యవసాయం నాగయ్య గూడెం, విభళా పురం గ్రామం, మోతే మండలం.మృతుడు : నిమ్మరబోయిన వెంకన్న వ: 60 సం.స్వాదినం : రక్తం మరకలు కలిగిన గొడ్డలి, హెల్మెట్, నింధితుని దుస్తువులు స్వాదినం చేసుకోవడం జరిగినది.ఈనెల 2వ తేదిన మోతే మండలం నాగయ్యగూడెం గ్రామానికి చెందిన నిమ్మరబోయిన వెంకన్న అనే 60 సంవత్సరాల వ్యక్తి విభుళాపురం గ్రామ శివారులో మామిళ్ళగూడెం వెళ్లే రోడ్డు మార్గంలో తీవ్రమైన గాయాలతో రక్తపు గాయాలతో రోడ్డు పక్కన పడి ఉండగా సమాచారం పై మోతే పోలీసులు అక్కడికి చేరుకుని అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ అదే రోజు మరణించాడు. దీనిపై మృతుడు వెంకన్న కూతురు స్వరూప ఇచ్చిన ఫిర్యాదు పై మోతే పోలీసులు హత్య నేరం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగినది. ఈ దర్యాప్తులో భాగంగా ఈరోజు నమ్మదగిన సమాచారంపై ఉదయం 10 గంటల సమయంలో మామిళ్లగూడెం ఎక్స్ రోడ్డు వద్ద హత్యకు పాల్పడిన నిందితుడు నిమ్మరబోయిన గంగయ్య ను మోతే ఎస్సై యాదవేందర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకోవడం జరిగినది. నేరవిధానం : నాగయ్యగుడెం గ్రామ శివారులో మృతునికి ఉన్న 4.29 గుంటల భూమి సంబంధిత తగాదా విషయమై తండ్రి కుమారులకు మద్య గత కొద్ది నెలలుగా వివాదం జరుగుతున్నదని ఇదే విషయమై 5 నెలల క్రితం పెద్ద మనుష్యులు సమక్ష్యంలో తీర్మానం ప్రకారం గా మాఅమ్మా, నాన్న లకు 1 ఎకరం భూమి, కుమారులకు చెరొక 1్వా ఎకరం భూమి మరియ మా కూతురుకు 29 గుంటల వ్యవసాయ భూమి వాటాలు వేసి ఒక అగ్రిమెంట్ కూడా వ్రాసినారు. ఇట్టి భూమి పట్టాలు చేయలేదు. తరువాత మృతుడు వెంకన్న తన వాటాకు వచ్చిన 1 ఎకరం భూమిని తనకు అప్పులు అయినాయి అమ్ముకున్నాడు. ఈ విషయాలై తండ్రిపై కోపంతో అతని పై పగ పెంచుకుని అతనిని ఎలాగైనా చంపాలని అని అందుకొరకు అదును చూస్తూ ఎప్పుడు ఒంటరిగా దొరికితే అప్పుడు అతనిని చంపాలని నిందితుడు బైక్ పైన ఎప్పుడు గొడ్డలి పెట్టుకొని తిరుగుచున్నాను. తేదీ: 02.07.2025 మధ్యాన్నం నింధితుడు నాబైక్ పైన మోతె కు వెళ్ళి తిరిగి మాఇంటికి వస్తు మోతె గ్రామశివారులో ఉన్న పెట్రోల్ బంక్ లో పెట్రోల్ పోయించుకొని వస్తుండగా అదే సమయంలో మృతుడు సూర్యాపేట నుండి తన టీవీఎస్, టీఎస్ 29-ఎఫ్-4747 గల దానిపై నాగయ్య గూడెం కు వెళ్ళుచుండడం గమనించి గుర్తుపట్టకుండా నింధితుడు హెల్మెట్ ధరించి మోపెడ్ విభాలాపురం గ్రామ శివారులో వెంట తెచ్చుకున్న గొడ్డలితో దాడిచేశాడు, నింధితుడు అక్కడి నుండి పాయిపోవడం జరిగినది. ఇతనిని ఈరోజు అరెస్టు చేసి రిమాండ్ తరలించడం జరుగుతుంది. ఈ సమావేశంలో డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, మునగాల సీఐ రామకృష్ణ రెడ్డి, మోతే ఎస్సై యాదవెందర్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.ఈ కేసులో బాగా పనిచేసిన మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి ని, ఎస్సై యాదవేంధర్ రెడ్డి ని, మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందిని కేసు పర్యవేక్షణ చేసిన డిఎస్పి శ్రీధర్ రెడ్డి నీ జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ అభినందించారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలు

మనప్రజాప్రతినిధి//గరిడేపల్లి: సీపీఐ మండల కార్యదర్శి షేక్ యాకూబ్ సాయుధ తెలంగాణ పోరాటంలో తొలి అమరుడు అయిన దొడ్డి కొమరయ్య వర్ధంతి గరిడేపల్లిలో జరిగినది. కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కొమురయ్య భూమికోసం భుక్తి కోసం పేదల విజ్ఞప్తి కోసం ఉమ్మడి వరంగల్ జిల్లా కడివెండిలో తన 18 సంవత్సరాల వయసులోనే విసునూరు నారాయణరెడ్డి ఆగడాల ఎదిరించి పోరాడిన వ్యక్తి కొమరయ్య సమానత్వం కావాలని బానిసతత్వం పోవాలని పెట్టిచారుకి వ్యతిరేకంగా పోరాటం చేసిన వ్యక్తి ఈ కొమరయ్య తను మనకు దూరం అయ్యే 79 సంవత్సరాలు అయినా కొమరయ్య ఆశయం నెరవేరక ఫోటో బాధాకరమని యాకుబ్ అన్నారు. ఆనాడే అసమానతలు కుల హత్యాచారాలు బానిసత్వం విముక్తి కోసం పోరాటం చేసి ఎర్ర జెండా భుజాన వేసుకొని తెలంగాణ సాయుధ పోరాటానికి నిజం వేసిన వ్యక్తి కొమురయ్య అని యాకూబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో తండా జానకమ్మ మౌనిక సుమలత ఎల్లమ్మ ఆదిలక్ష్మి ఎల్ సందీప్ పందిరి వీరారెడ్డి ఎన్ రామస్వామి బి సైదులు ఎస్కే రజియా సైదమ్మ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



# గరిడేపల్లి మండలంలో గంజాయి ముఠా అరెస్ట్

మనప్రజాప్రతినిధి//గరిడేపల్లి: సూర్యాపేట జిల్లా.....హుజూర్ నగర్ లోని పోలీస్ స్టేషన్లో డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి వారు మాట్లాడుతూ సీఐ చరమందరాజు గరిడేపల్లి ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో గరిడేపల్లి పరిధిలో రెండు కేజీల గంజాయి తరలిస్తున్న నలుగురిని పట్టుకున్న పోలీసువారి వద్ద నుండి రెండు ఫోన్లు,, ఓ బైకు స్వాధీనం నిందితుల్ని రిమాండ్ కు తరలించిన పోలీసులు..గండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసు యొక్క వివరాలు గనపారపు శ్రీకాంత్ తండ్రి వీరస్వామి, వయసు: 22సం.రాలు, కులం: ముదిరాజ్, వృత్తి: ట్రాక్టర్ మెకానిక్, టితవోలు గ్రామం, చిలుకూర్ మండలం,బొల్ల బాలకృష్ణ ఏ,బాలు తండ్రి కోటేశ్వర్ రావు, వయసు: 20సం.రాలు, కులం,యాదవ్, వృత్తి: రాపిడ్ వర్క్స్, ముస్టికుంట గ్రామం, బోనకల్ మండల్, ఖమ్మం జిల్లా, ప్రస్తుతం టీచర్స్ కాలనీ, హుజూర్ నగర్,పిక్ నజీర్ తండ్రి జాన్ సైదా, వయసు: 22సం.రాలు, కులం: ముస్లిం, వృత్తి: తాలం చెవి రిపేర్, పాత గోదా




-గంజాయి తరలిస్తున్న నలుగురిని పట్టుకున్న పోలీస్ లు

-గంజాయి స్వాధీనపర్చుకొని వారిపై మాదక ద్రవ్యాల చట్టాల ప్రకారముగా కేసు నమోదు

-యువత గంజాయికి అలవాటు పడవద్దు

-తల్లిదండ్రులు కూడా యువతపై దృష్టి పెట్టాలి...

బజార్, హుజూర్ నగర్ పట్టణం,కొప్పుల శ్రీకాంత్ పండు తండ్రి ఉప్పలయ్య, వయసు: 23 సం.రాలు, కులం ఎస్ సి మాల, వృత్తి: పెయింటింగ్, , గోవిందపురం గ్రామం, హుజూర్ నగర్ మండలం తేదీ 04.07.2025 రోజున ఉదయం 07-00 గంటల సమయంలో గరిడేపల్లి ఎస్ ఐ కి నమ్మదగిన సమాచారం మేరకు పై చూపిన వ్యక్తులలో ముగ్గురు వ్యక్తులు రాయినిగూడెం గ్రామ శివారులోని కాల్వపల్లి గ్రామానికి వెళ్ళి రోడ్ ప్రక్కన గల డాంపింగ్ యార్డ్ వద్ద గంజాయి క్రయవిక్రయాలు జరుపుచున్నారనే సమాచారం మేరకు సిబ్బంది మరియు పంచులతో యుక్తముగా అట్టి ప్రదేశానికి వెళ్ళి మాటు వేసి ఉండగా పై ముగ్గురు వ్యక్తులు టి, ఎస్15ఎఫ్, సి,9289 నెంబర్ గల పల్చర్ మోటార్ సైకల్ పై వచ్చి గంజాయిని తల ఒక ప్యాకెట్ పంచుకొనుచుండగా పెట్టుబడి చేసి, వారి నుండి 330 గ్రాముల గంజాయి, ఒక పల్సర్ మోటార్ సైకల్ బాలకృష్ణ నుండి సెల్ ఫోన్ స్వాధీనపర్చుకొని అక్కడ నుండి వారికి గంజాయి ని అమ్మిన వ్యక్తి సమాచారం మేరకు బేతవోలు గ్రామానికి వెళ్ళి గణపవరపు శ్రీకాంత్ ను పట్టుబడి చేసి విచారించగా అతను సుమారు నెల రోజుల క్రితం సీలేరు వెళ్ళి కార్తీక్ అను వ్యక్తికి 8000/-రూపాయలు ఇచ్చి 4 కేజీల గంజాయి కొనుగోలు చేసుకొని వచ్చి కొంత త్రాగి మరికొంత అవసరం ఉన్నవారికి అమ్మి, తేదీ 29.06.2025 రోజున శ్రీకాంత్ పై ముగ్గురికీ 1000/ - గంజాయి అమ్మినాడు. మరలా ఈ రోజు 04.07.2025 న పై ముగ్గురికి 3000/-గంజాయి అమ్మినాను అని ఒప్పుకోగా పంచుల సమక్షంలో శ్రీకాంత్ ఒప్పుకోలు పంచనామా నిర్వహించి అతనిని నుండి ఒక సెల్ ఫోన్ 2 కేజీల ముప్పై గ్రాముల గంజాయిని స్వాధీనపర్చుకొని వారిపై మాదక ద్రవ్యాల చట్టాల ప్రకారముగా కేసు నమోదుపర్చుకొని గౌరవ కోర్ట్ నందు ప్రవేశపెట్టనైనది.స్వాధీనపర్చుకున్న వివరాలు1:రెండు కేజీల 350 గ్రామాల గంజాయి విలువ 58,750/-2:2సెల్ పోన్స్ (ఏ-1 శ్రీకాంత్, ఏ-2 బాలకృష్ణ 3) పల్చర్ మోటార్ సైకల్ టి ఎస్ 15ఎఫ్ సి 9289 (ఏ-3 నజీర్)...




# తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ బాలికల కళాశాలను సందర్శించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా

-పట్టుదలతో లక్ష్యాలను చేరుకోవాలి.


-తప్పుడు నిర్ణయాలు జీవితాన్ని ప్రశ్నార్ధకం చేస్తాయి.

-తల్లిదండ్రులు ఆశలను నేరవేర్చడం బిపిల్లల కర్తవ్యం.

-కె.నరసింహ ఐపీఎస్ ఎస్పీ సూర్యాపేట జిల్లా...



మనప్రజాప్రతినిధి//సూర్యాపేట రూరల్:సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిది లో గల ఇమాంపేట వద్ద తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ బాలికల కళాశాల ను ఎస్పి నరసింహ ఐపిఎస్ సందర్శించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవడం, లక్ష్య సాధనకు పట్టుదలతో నిరంతర కృషి చేయడం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థులకు సృజనాత్మక అంశాలను వివరించారు. కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి రావాలి ఉత్తమమైన, ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకోవాలి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి ఎస్పి వివరించారు. అందరికీ జిల్లా పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలిపినారు. నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదివా, నేను ఈ స్థాయికి ఎదగడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు అందరూ న వో యం న వా కా రా లు అందించారు, మంచి మనసు మంచి మార్గంలో నడిపిస్తుంది, చెడు ఆలోచన చెడు వైపు నడిపిస్తుంది అన్నారు. వత్తిడికి గురవకుండా విద్యార్థులు బాగా చదువుకోవాలి. గడిచిన సమయం తిరిగిరాదు, సమయాన్ని వృదా చేయకుండా ప్రతి నిమిషాన్ని మంచి చేయడానికి, జ్ఞానాన్ని సాధించడానికి వినియోగించాలి. గతంతో పోలిస్తే ఇప్పుడు వసతులు, అవకాశాలు బాగా పెరిగాయి, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు. ఉపాధ్యాయులు చెప్పే ప్రతి అంశాన్ని, పాఠాలను రోజు రోజు క్రమంతప్పకుండా చదువుకోవాలి. తప్పులు చేయవద్దు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలి. ప్రభుత్వాలు మంచి వసతులు కల్పిస్తూ విద్యను అందిస్తున్నాయి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి. ఇతరులను ఇబ్బందులకు గురి చేయవద్దు, పెద్దలను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, తోటి విద్యార్థులను గౌరవించాలి. సమస్యలు ఉంటే క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు తెలుపాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ ఐ బాలు నాయక్, పాటశాల, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది అన్నారు.





# తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్ ఏడాది పాలన విజయవంతం...



మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా :జిల్లా కలెక్టర్‌గా విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న డా ఎస్ వెంకటేశ్వర్ హృదయపూర్వక అభినందనలు వెల్లువెత్తినాయి. జిల్లా కలెక్టర్‌గా డా ఎస్ వెంకటేశ్వర్ విజయవంతంగా ఒక సంవత్సరం పాలనను పూర్తి చేసుకున్నారు . ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, సామాజిక ప్రతినిధులు కలెక్టర్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు పారదర్శకంగా, సమర్థ వంతం గా చేరవేసేలా చర్యలు తీసుకుంటూ, జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ పాత్ర ప్రశంసనీయం. అన్ని వర్గాల ప్రజలకు సమానమైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారు.వైద్య, విద్య, మౌలిక వసతుల అభివృద్ధి వైద్య సేవల్లో మెరుగుదల, ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికీకరణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాల నిర్వహణ వంటి అంశాల్లో కలెక్టర్ ప్రత్యేక దృష్టి కనిపించింది. విద్యా రంగంలో ప్రభుత్వ పాఠశాలల స్థాయిని మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకున్నారు. మౌలిక సదుపాయాలు వసతుల అభివృద్ధిలో రోడ్లు, తాగునీరు, రహదారి భద్రత వంటి అంశాల్లోనూ ప్రగతిశీల చర్యలు చేపట్టారు. ప్రజలతో ప్రత్యక్ష పరిపాలన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ఎన్టీఆర్ కాలనీలు వంటి పథకాలపై తానే స్వయంగా పర్యవేక్షణ చేస్తూ, ప్రజల నుంచి సమస్యలను స్వీకరించి వాటిని వెంటనే పరిష్కరించే చర్యలు తీసుకున్నారు. గ్రామాల వారీగా పర్యటిస్తూ అధికార యంత్రాంగాన్ని గమనిస్తూ ప్రజలకు సేవలు అందేలా చేశారు. నూతన కార్యక్రమాలకు రూపకల్పన జిల్లాలోని ప్రత్యేక అవసరాలను పరిగణనలోకి తీసుకుని స్థానిక స్థాయిలో కొత్త పథకాలను రూపొందించి విజయవంతం గా అమలు చేస్తున్నారు. యువత ఉపాధి, మహిళల ఆర్థిక సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించారు.పర్యావరణ పరిరక్షణ హరిత హారం వంటి పర్యావరణ పథకాలలో జిల్లా స్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టి, మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇచ్చారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు.జిల్లా ప్రజల నుండి అభినందనలు ఈ విధంగా, జిల్లావ్యాప్తంగా అభివృద్ధి దిశగా సమగ్ర చర్యలు తీసుకుంటూ, ప్రజలతో సమన్వయం కలిగి, పారదర్శక పాలన అందిస్తున్న కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జిల్లావాసుల నుండి అభినందనలు వెల్లు వెత్తుతున్నాయి.

# జర్నలిస్టులరా కదలిరండి

మనప్రజాప్రతినిధి//గరిడేపల్లి:జూలై నెల 21వ తేదీన హైదరాబాద్ మహానగరంలో నిర్వహించబోయే తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ ద్వితీయ మహాసభను అసోసియేషన్ నాయకులు అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా మోతే మండలానికి సంబంధించిన ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మహాసభకు సంబంధించిన పోస్టర్లను లను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు అసోసియేషన్లకు యూనియన్లకు అతీతంగా ప్రత్యేకంగా




-టీఎస్ జెఏ ద్వితీయ మహాసభ పోస్టర్లను ఆవిష్కరణ చేసిన

-రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి

నిర్వహించబోయే హాలో జర్నలిస్టు చలో హైదరాబాద్ వేదిక లో పాల్గొనడానికి తరలిరావాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేంతవరకు ఉద్యమాలు చేస్తూనే ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల రాము సూర్యాపేట నియోజకవర్గ నాయకులు యాతాకుల మధుసూదన్ మోతే మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏర్పుల సాయి కృష్ణ కోశాధికారి గురజాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.